# సీతారామ నీళ్లు జిల్లాకు వచ్చేందుకు కృషి చేస్తా




www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 22 | జూలై | 2024
పేజీలు 8

# వరద గోదారి

## - భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ



- 43 అడుగులు దాటి ప్రవహిస్తున్న నది
- మరింత పెరిగే అవకాశం
- లోతట్టు ప్రాంతాల వారిని తరలించేందుకు ఏర్పాట్లు
- వరద పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్
- జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో వరదల భయం

**ప్రజాపక్షం/భద్రాచలం :** గోదావరి వరద ఉగ్రరూపం దాల్చుతోంది. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలతోనదికి వరద తాకిడి పెరిగింది. ఆదివారం భద్రాచలం వద్ద 43 అడుగులు దాటి ప్రవహిస్తుండటంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ ప్రవాహం ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. గడచిన ఐదు రోజులుగా గోదావరి పరివాహక ప్రాంతంలో పాటు తాలిపేరు ఎగువన ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో భారీ నుండి అతిభారీ వర్షాలు

మిగతా 2లో..

### ఎపి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు

# నిర్వాసితులను ఆదుకోవాలి

**- ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** ఆంధ్రా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పెదవాగు ప్రాజెక్టు బాధితులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం గుమ్మడివల్లిలోని పెదవాగు ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం బాధితులను పరామర్శించారు. వరదలతో ప్రాజెక్టు గండి పడటం వలన నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. పంట నష్టపోయిన రైతులను గుర్తించి పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇవ్వాలని, ఇసుక మేటలు పెట్టిన పొలాలకు రూ.50వేలు, ఇళ్లు నష్టపోయిన బాధితులకు మెట్ట ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, వర్షాలు తగ్గే వరకు నిరాశ్రయులకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలతో పాటు భోజన వసతి కల్పించాలన్నారు. ముంపు

మిగతా 2లో..

### పెదవాగు ప్రాజెక్టుకు గండి..

# దురదృష్టకరం : తుమ్మల





- బాధితులందరిని ఆదుకుంటాం
- పునర్‌నిర్మాణ పనుల ప్రతిపాదనకు అధికారులకు ఆదేశం

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** ఈ ప్రాంతంలో రైతాంగానికి ఎంతగానో ఉపయోగంగా ఉన్న పెదవాగు ప్రాజెక్టుకు గండి పడటం దురదృష్టకరమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గత మూడు రోజుల క్రితం

మిగతా 2లో..

### వైరా రిజర్వాయర్ కట్ట..

# సైడ్ గ్రిల్స్ మాయం..!

- మందుబాబులకు అడ్డాగా రిజర్వాయర్ ఆనకట్ట
- సోలార్ లైట్లు పగులగొడుతున్న దుండగులు
- కోల్డ్‌స్టోరేజ్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలి





**ప్రజాపక్షం/వైరా:** వైరా రిజర్వాయర్ ఆనకట్టపై నిత్యం పెద్ద ఎత్తున ఉదయం సాయంత్రం ప్రజలు వాకింగ్‌కి వెళుతూ ఉంటారు. పర్యాటక కేంద్రం అభివృద్ధి పనుల్లో భాగంగా రిజర్వాయర్ ఆనకట్టపై వద్ద ఎలాంటి ఇబ్బంది ఉండకుండా ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఇనుప గొట్టాలతో సైడ్ గ్రిల్స్‌ను ఏర్పాటు చేశారు. కాని కొందరు దుండగులు కొన్ని ప్రాంతాల్లో

మిగతా 2లో..

# వరద గోదారి

(మొదటిపేజీ తరువాయి)



పడటంతో ప్రాజెక్టులోనికి వర్షపు నీరు పెద్ద ఎత్తున చేరుతోంది. దీంతో అధికారులు గోదావరి నదిలోనికి నీటిని విడుగల చేస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు ఐదు లక్షల క్యూసెక్కుల వరద నీరు గోదావరిలో కలిసింది. దీంతో మరింత తాకిడి పెరిగింది. మరో్రపక్క నదికి ఎగువున ఉన్న ఇంద్రావతి, ప్రాణహిత నదులు పొంగి గోదావరిలో కలుస్తున్నాయి. మహారాష్ట్రం మొద లుకుని భద్రాచలం వరకు గల అనేక చిన్నచిన్న కాలువలు సైతం ప్రవహిస్తూ గోదావరిలో కలవ డంతో వరద తాకిడి పెరిగింది. రాగాల మూడు రోజులు పాటు ఇదే తరహా వర్ష సూచన ఉండ టంతో రెండో ప్రమాదహెచ్చరికైన 48 అడుగులు దాటి గోదావరి ప్రవ హించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**మరింత పెరగే అవకాశం...**

ఇదే తరహా వానలు కొనసాగితే గోదావరి మరింత పెరిగే అవకాశం ఉంది. భారీగా వరద పెరిగి 53 అడుగులకు చేరుకుంటే మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో సెక్టోరియల్ అధికారులు తిరుగుతూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల వారిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రాచలంలో కొత్తకాలనీ, సుబాష్ నగర్ కాలనీ ల్లోకి వరద వచ్చే అవకాశం ఉండటంతో అక్కడి వారిని తరలించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దుమ్ముగూడెం సున్నంబట్టి గ్రామా నికి వరద ముంపు ఉండటంతో అధికారులు ఆగ్రామాన్ని ఖాళీ చేయిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వరద మరింత పెరిగితే గంగోలు, తూరుబాక గ్రామాలతో పాటు ఎటపాక ప్రధాన రహదార్లపైకి వరద నీరు చేరే అవకాశం ఉంది. అదే జరిగితే రాకపోకలు పూర్తిగా స్తంబించి పోతాయి. ఇప్పటికే చింతూరు రోడ్డు మూసుకుపోయింది. మరి కొద్దిసే పటికి కూనవరం రోడ్‌లోని మురుమూరు వద్ద గోదావరి రోడ్డెక్కితే ఆ దారి కూడా ఆగిపోతుంది. ఇక ఎటపాక వైపు కూడా వరదనీరు చేరితే భద్రాచలం ద్వీపకల్పంగా మారనుంది. గోదావరి నదికి వరద పెరుగు తుండటంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ భద్రాచలంలో పర్యటిం చారు. ఎస్‌పి రోహిత్ రాజ్‌తో కలిసి కరకట్ట ప్రాంతాన్ని కలియతిరిగి వరద ఉధృతిని అడిగి తెలుసుకున్నారు. ముంపకు గురయ్యే కాలనీను సైతం పరిశీలించారు. ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలిపోవాలని సూచించారు. గోదావరి తీరంతోపాటు బ్రిడ్జీలపై ఎవ్వరూ సంచరించరా దని హెచ్చరికలు జారీ చేశారు.

**వరదల భయం...**

గోదావరి పరివాహనక ప్రాంతంలో జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో వరదల భయం అలుముకుంటుంది. ఈ మూడునెలల పాటు ఇక్కడి ప్రజలకు కష్టాలు తప్పవు. కొన్ని సార్లు జూన్ నెలలో కూడా వరదలు వచ్చాయి. ఈ ప్రధానంగా ఈ మూడు నెలల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. వాగులు, వంకలుపొంగి రహదార్లు తెగిపోయి రాకపోకలు నిలిచిపోతాయి, గోదావరి భారీగా పొంగితే ప్రధాన రోడ్లపై తిష్ట వేస్తుంది. 1976 నుండి 2024 జూలై వరకు గోదావరికి 48 సార్లు వరదలు వచ్చాయి.ఇందులో ప్రధానంగా 1986 ఆగస్టులో 75.06 అడుగుల వరద వచ్చింది. అదే ఆల్‌టైమ్ రికార్డుగా మిగిలిపోయింది. ఆ తర్వాత 2022 జూలై 16న 71.03 అడుగుల రెండో రికార్డు వరదగా నమోదైంది. ఇంతకంటే ముందు 1990 ఆగస్టు 24న 70.08 అడుగులు వచ్చిన వరద మూడోరికార్డుగా మిగిలింది.2006 ఆగస్టు 06న 66.09 అడుగుల వరద 4వ రికార్డుగా, 1976 జూన్ 22న వచ్చిన 63.09 అడుగుల గోదావరి వరద 5వ రికార్డుగా మిగిలింది.

## పెదవాగు ప్రాజెక్టుకు గండి..దురదృష్టకరం : తుమ్మల





(మొదటిపేజీ తరువాయి)

భారీ వర్షాల ఉధృతికి గండిపడిన పెదవాగు ప్రాజెక్టును ఆదివారం పరి శీలించారు. పంట పొలాల్లో వేసిన ఇసుక మేటలు, బాధితులను చూసి చలించిపోయారు. అప్పటిలో 2600ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందేదని, మంత్రిగా తాను వచ్చాక కుక్కునూరు, వేలేరుపాడు మండ లాలకు సైతం కుడి, ఎడమ కాల్వలను ఆధునికరించి మరో 14వేల ఎక రాలకు సాగునీరు అందించటం జరిగిందని, అంతేకాకుండా ఫిల్టర్ బెడ్ ద్వారా మరో 40గ్రామాలకు తాగునీరు అందించటంతో పాటు ఈ ప్రాంతం పచ్చని పంటలతో విరాజిల్లే ప్రాజెక్టుకు గండి పడటం బాధాక రమన్నారు. వరదల్లో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్న కలెక్టర్, ఎస్పి, ఐటిడిఏ పిఓలను అభినందించారు. వరదల్లో చిక్కుకున్న 31మందిని రెండు రాష్ట్రాల ప్రభుత్వాలతో మాట్లాడుతూ సమన్వయం చేసుకుంటూ ఎంత రాత్రి అయినా అందరి యోగక్షే మాలు చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉన్న ఇద్దరు ఎమ్మెల్యే లను కూడా ఆయన అభినందించారు. అనంతరం బచ్చువారిగూడెం మహిళ డిగ్రీ కళాశాలలో అన్నిశాఖల అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టుకు గండి పడటం వలన తెలంగాణలోనే కాకుండా ఆంధ్రాలో కూడా భారీగా నష్టం జరిగిందని, మూగజీవాలకు నష్టం వాటిల్లడంతో పాటు కొన్ని గ్రామాల్లో వరద నీటికి ఇళ్లు కొట్టుకు పోవటం బాధ కలిగిస్తుందన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనులకు అధికా రులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. వచ్చే ఏడాది నాటికి ప్రాజెక్టు నిర్మాణం చేసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రెండు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పూర్తి చేస్తామన్నారు. వరద లతో గండి పడటం వలన నష్టపోయిన వారందరిని ఆదుకుంటామ న్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామన్నారు.

రైతులు ఆయన దృష్టికి అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రాజెక్టుకు గండి పడిందని ముందుగానే చర్యలు చేపట్టి ఉంటే నష్టం జరగకపోయేదని ఆయనకు విన్నవించుకున్నారు. దీంతో నీటిపారుదలశాఖ అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు వారి దీన పరిస్థితులను ఈ ప్రాంతం సుపరిచితులైన మంత్రి తుమ్మల ముందు వెల్లబుచ్చుకుని అందరికి పరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఏ ఒక్కరికి నష్టం జరుగకుండా సమగ్రంగా సర్వే నిర్వహించాలని తుమ్మల అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినత్, ఎస్పీ రోహిత్‌రాజ్, ఐటి డిఏ పిఓలు, నీటిపారుదల శాఖ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సీతారామ నీళ్లు

## జిల్లాకు వచ్చేందుకు కృషి చేస్తా

**ప్రజాపక్షం/కొత్తగూడెం :** సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి కొత్తగూడె ంజిలాలు కూడా వాడబ డేలా ముఖ్యమంత్రిని కలిసి వివరిస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశి వరావు అన్నారు. సీతారామప్రాజెక్టు నీళ్లు జిల్లాకు కూడా కేటాయించాలని రాజకీయ పార్టీలు, రైతు, కుల సంఘాలతో కలిసి ఆదివారం ఇల్లెందులోని రాందేవ్ బాబా మందిరంలో రైతు సంఘం రాష్ట్రనాయకులు ఏపూరి బ్రహ్మం అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా కూనంనేని మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు రి డిజైన్ ద్వారా జిల్లాలోని అన్నిప్రాంతాల వ్యవసాయ భూములకు, మహబూబాబాద్ జిల్లాలోని నాలుగు మండలాలకు నీళ్లు వచ్చేలా సిఎంతోచర్చించానని,దీనిపై అఖిలపక్షంతో మాట్లాడేందుకు సమయాన్ని కూడా కోరుతున్నట్లు తెలిపారు. అసెంబ్లీలో కూడా దీనిపైచర్చిస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేం దుకు ఈ జిల్లా ప్రజలు ఓట్లేసి గెలిపించారని, గతంలో కూడా కాంగ్రెస్‌కు ఓట్లేసి గెలిపిస్తే బిఆర్ ఎస్ గూటికిపోయారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ జిల్లా రైతుల పట్ల ఆలోచనల చేయా లని, సాగునీరు అందించాల్సిన గురుతర బాధ్యత కాంగ్రెస్‌దే అన్నారు. సాగు నీరు సాధన కోసం పెద్దఎత్తున ఉధ్యమించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం మాజీ ఎంఎల్‌ఏ గుమ్మడి నర్సయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, మాజీ గ్రంధాలయ చైర్మన్ దింద గాల రాజేంధర్, సిపిఎం నాయకులు కాసాని ఐలయ్య, అన్నవరపు కనకయ్య, మాస్‌లైన్ నాయ కులు చిన్న చంద్రన్న, చంద్ర అరుణ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శంకర్, నబి, ఉపేందర్, రాజు, వెంకన్న, నాగయ్య, ఐలయ్య, లక్ష్మీనారాయణ, నజీర్, రాంసింగ్, రామ్ చంద్, యాకూబ్ వలి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎపి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు

## నిర్వాసితులను ఆదుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

గురైన కుటుంబాలకు రూ.15వేలు జీవన భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు సమన్వయంతో చర్చించుకుని ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు సత్వర రమే నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వరద ఉధృతికి పాడైపోయిన రోడ్లు మరమ్మత్తుల చేసి రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. వరద తాడికి గురై ఇళ్లను వదలి వెళ్లిపోయిన ప్రభుత్వ ఆవాస కేంద్రాల్లో ఉన్న అల్లూరి నగర్, కుమ్మరిగూడెం, మేడి పల్లి తదితర గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలు సుకున్నారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు అక్కినేని వనజ, రాష్ర కార్యవర్గ సభ్యులు డేగ ప్రభాకర్, జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్య, దారయ్య, కుక్కునూరు, వేలేరుపాడు మండల కార్యదర్శులు, బాడిస రాము, వెంకటచారి, అశ్వారావుపేట మండల కార్యదర్శి గనెన్న రామకృష్ణ పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్ కట్ట సైడ్ డ్రిల్స్ మాయం..!

(మొదటిపేజీ తరువాయి)



సైడ్‌డ్రిల్స్ పోల్స్‌ను పగులగొట్టి వాటికి ఉన్న ఇనుప కడ్డీలను ఎత్తుకొని వెళుతున్నారు. అదేవి ధంగా రాత్రిపూట ఆనకట్టపై వెలుతురు ఉండేందుకు ఏర్పాటు చేసిన సోలార్ లైట్లు సైతం పగులగొడుతున్నారు. ఇలా పర్యాటక కేంద్రం జరుగు తున్న తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట పర్యాట క కేంద్రం ఆనకట్టపై మద్యం సేవించడం కోసం మందుబాబులు అడ్డగా మారింది. మద్యం మత్తులో అమ్ముకునేం దుకు సైడ్‌డ్రిల్స్‌గా ఏర్పాటు చేసిన ఇనుప కడ్డీలను ఎత్తుకెళుతున్నారా, లేదా స్క్రాప్‌ను అమ్ముకు నేందుకు తీసుకెళుతున్నారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా పర్యాటక కేంద్రానికి వస్తున్న పర్యాటకులకు కట్టపై వాకింగ్‌కి వెళుతున్న ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు ఏర్పాటు చేసి సైడ్‌డ్రిల్స్ కూడా ఎత్తుపోతున్నారంటే ఇది ఎవరో కావాలనే ఈ సైడ్ డ్రిల్స్‌ని ఎత్తుకెళుతున్నట్లు తెలుస్తుంది. పర్యాటక కేంద్రానికి వెళ్లే దారిలో ఒక సిసి కెమెరాను కోల్డ్ స్టోరేజ్ వద్ద ఏర్పాటుచేస్తే ఇలాంటి దొంగతనాలు జరగకుండా అరికట్టవచ్చునని అదేవిధంగా సిసి కెమెరాలు ఏర్పాటు ఉండడం వలన ఎ లాంటి అఘాయిత్యాలకు పాల్పడిన కట్ట నుంచి దొంగిలించకపోతున్న సిసి కెమెరాలు ద్వారా కనిపెట్టవచ్చును. దీనిపై అధికారులు దృష్టి సారించి కట్టపై ఉన్న పర్యాటకానికి సంబంధించిన వస్తువులు ఏమి ఎవరు ఎత్తుకుపోకుండా నివారించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## పాలేరుకి సాగర్ జలాలు

**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని పాలేరులో గల రిజర్వాయర్కు ఖరీఫ్ సీజన్ ఈ సంవత్సరం వర్షాకాలం పంటలకు గాను సాగర్ జలాల నుండి ఎన్‌ఎస్పి అధికారులు నీటిని వదిలారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నాగార్జునసాగర్ నుండి పాలేరు రిజర్వాయర్కు నీరు చేరింది. రెండున్నర టీఎంసీల సామర్థ్యం కలిగిన ఈ రిజర్వాయర్కు ప్రస్తుత కాలానికి 300 క్యూసెక్కుల నీటిని అధికారులు వదులుతున్నారు. పాలేరు రిజర్వాయర్ తో పాటు నాయకన్ గూడెం ఎన్‌ఎస్పి కాల్వ పరిసర ప్రాంతాలను ఇరిగేషన్ అధికారులు ఆదివారం దగ్గరుండి పరిశీలించారు. ఇరిగేషన్ ఈఈ అనన్య, డిఈలు మంగళంపూడి వెంకటేశ్వర్లు, మధు ఏఈఈ కోటేశ్వరరావు, స్థానిక కూసుమంచి మండల అధికారులైె నా ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** గురు పౌర్ణమి సందర్భంగా సాయి బాబా ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఖమ్మం నగరంలోని 14వ డివిజన్ మధురా నగర్ కాలనీలోని సాయి బాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను భక్తజన సందోహం నడుమ ఘనంగా నిర్వహించారు. సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. నగరంలోని ఆరవ డివిజన్ పరిధిలోని ప్రశాంతి నగర్‌లో గల సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, పల్లెబోయిన చంద్రయ్య, ఆలయ కమిటీ ఛైర్మన్ కొంటెముక్కుల నాగేశ్వరరావు, సుబ్బారెడ్డి, జగదీష్, వెజండ్ల ప్రసాద్, జగన్నాథం, సామినేని రవి, హన్మంతు, రామభద్రయ్య, అశోక్, రామకృష్ణ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం/పినపాక:** పినపాక మండలం పరిధిలోని డింపు మెడికల్ స్టోర్స్ పాండు రంగాపురం గ్రామంలో కొప్పుల మురళి ఆధ్వర్యంలో గ్రామ యువత ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది. మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ సంస్థ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరానికి చింతల బయ్యారం, వెంకట్రావుపేట, మద్దులగూడెం, సింగిరెడ్డిపల్లి మల్లారం పలు గ్రామాల యువకులందరు కలిసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కొప్పుల మురళి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం అని ఆపదలో ఉన్న తోటి మనిషికి ప్రాణం పోసే విలువైన సహాయమని, రక్తదానం చేయడం వల్ల శరీరంలో బ్లడ్ సర్క్యులేషన్ సాఫీగా జరుగుతుందని, కొత్త రక్త కణాల ఉత్పత్తి అవుతుందన్నారు. అలాగే గుండెపోటు నుంచి దూరంగా ఉంచుతుందని, గ్రామాల్లో యువతను ఆదర్శంగా తీసుకొని సమాజ శ్రేయస్సు సేవా రంగంలో సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పుల మురళి, కొప్పుల లక్ష్మణ్, మునిగల సంతోష్, తోట ప్రవీణ్, బొల్లె నరేష్, జంపయ్య ప్రవీణ్, సతీష్, నాగరాజు, పవన్, శ్రీను, రాజు, కిరణ్, కృష్ణ గ్రామాల్లో యువత తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపిలేని వాన

**- సంతరించుకున్న జలకళ**
**- తాలిపేరు, కిన్నెరసానికి పెరుగుతున్న వరద**



**ప్రజాపక్షం/భద్రాచలం :** జిల్లాలో నైరుతి రుతుపవనాల కారణంగా దండిగా వర్షాలు పడుతున్నాయి. ముసురువేయడంతో గడిచిన ఐదు రోజులుగా ఎడతెరిపిలేని వానలు పడుతున్నాయి. గత రెండు రోజులుగా నిమిషం కూడా సందులేకుండా వాన కురుస్తుండటంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రాజెక్టులతోపాటు కంటలు, చెరువుల్లో జలకళ సంతరించుకుంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు తాలిపేరు, కిన్నెరసాని ప్రాజెక్టుల్లోకి భారీఎత్తున వరద నీరు వచ్చి చేరుతుండటంతో దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో గోదావరి నదికి వరద తాకిడి పెరిగింది.

**ఐదు రోజులుగా వాన ...**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా గడిచిన ఐదు రోజులుగా వర్షం పడుతోంది. రాగల 72 గం.ల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఆదివారం జిల్లావ్యాప్తంగా 212.91 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా చర్ల మండలంలో 61.03, అక్యల్పంగా పినపాక మండలంలో 0.8 మి.మీ వర్షం కురిసినట్లు అధికారులు వెల్లడించారు. వాన కారణంగా అటవీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధానంగా దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని లోపలి గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. మరోప్రక్క భద్రాచలం నుండి ఛత్తీస్‌గఢ్ వెళ్లే జాతీయ రహదారి నిలిచిపోయింది. చింతూరు వద్ద రోడ్లకుపై నీళ్లు తిష్టి వేసి ఉండటంతో ఈ పరిస్థితి ఎదురైంది.

**ప్రాజెక్టుల్లోకి భారీగా నీరు...**

తాలిపేరు, కిన్నెరసాని ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువన వర్షాలు పడుతుండటంతో ప్రాజెక్టులు నిండుకుండల్లా ఉన్నాయి. చర్ల మండల పరిధిలోని తాలిపేరుకు భారీ వర్షపు నీరు చేరింది. దీంతో సామర్థ్యాన్ని మంచి నీరు వచ్చే ప్రమాదం ఉండటంతో అధికారులు 21 గేట్లు ఎత్తి గోదావరిలోనికి 64792 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కిన్నెరసానిప్రాజెక్టు గేట్లు ప్రతి రాత్రి 10 గం.కు వదులుతుంటారు. కానీ వరద తాకిడి పెద్ద ఎత్తున ఉండటంతో ఏ క్షణమైన గేట్లు ఎత్తి నీటినిదిగువకు విడుదలచేసే అవకాశం ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. కాగా ప్రాజెక్టుకు చెందిన 4 గేట్లను ఎత్తిన అధికారులు 16000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఇదిలా ఉండగా పెద్దవాగు ప్రాజెక్టు గండి పడటంతో ఇబ్బందిగా మారింది. ఆదివారం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆ ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించారు. నష్టం భారిన పడిన ప్రజలతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

**వ్యవసాయ పనులకు ఆటంకం...**

ఏకధాటిగా కరుస్తున్న వర్షాలు వ్యవసాయ పనులకు ఆటంకంగా మారాయి. దీంతో వరినాట్లు నిలిచిపోయాయి. జిల్లావ్యాప్తంగా పలు చోట్ల వరి, పత్తి సాగు మొదలు పెట్టారు. కాగా ఈ వర్షాలతో అవి చేతికందే పరిస్థితి లేదు. మరో ప్రక్క ఇప్పటికే వేసిన వరినాట్లు నీట మునుగుతున్నాయి. పత్తి విత్తనాలు కొట్టుకుపోతున్నాయి. పెట్టుబడులు పెట్టిన రైతన్నలు లబోదిబోమంటున్నారు. ఈ వర్షాల కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. చలిగాలులు పెరిగిపోగా ప్రజలకు సీజనల్ వ్యాధుల భయం పట్టుకుంది.

## రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ



**ప్రజాపక్షం-చింతకాని :** ఈ ఏడాది జూన్ 28 నాటికి కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొంది ధరణి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని, ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు పొందిన 18 నుంచి 59 ఏళ్ల వయస్సు ఉన్న రైతులు రైతు భీమా పధకానికి దరఖాస్తు చేసుకోవాలని చింతకాని మండల వ్యవసాయాధికాని పల్లెల నాగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతు పట్టా పాస్‌పుస్తకం,ఆధార్ కార్డు జిరాక్స్,నామినీ ఆధార్‌కార్డు జిరాక్స్,రైతు భీమా దరఖాస్తు ఫారం దరఖాస్తులను రైతు స్వయంగా తీసుకెళ్లి సంబంధిత ఏఈవోకి ఆగష్టు 5వ తేదీలోగా అందజేయాలని సూచించారు.ఇంతకు ముందే నమోదు చేసుకున్న రైతులు ఏమైనా సవరణలు ఉంటే సరి చేసుకోవాలని ,ప్రమాదవశాత్తు నామిని చనిపోయినా కొత్త నామిని మార్పు కోసం వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టాదార్ పాసుపుస్తకం ఉండి ఇంతకుముందు నమోదు చేపుకోని రైతులు కూడా పూర్తి వివరాలతో సంబంధిత ఏఈఓను సంప్రదించాలని మండల వ్యవసాయాధికారి నాగయ్య కోరారు.

## న్యూవిజన్‌లో వన మహోత్సవం




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని న్యూ విజన్ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎండి అబాద్ అలీ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్, విద్యార్థులు మొక్కలు నాటారు. వృక్షాలు మన జీవనంలో ఒక భాగమని, అవి మనకి ఆత్మీయులని తెలియజేస్తూ పాఠశాల ప్రాంగణంలో ఉన్న వృక్షానికి ఆత్మీయ రాఖీని ధరింపజేశారు. అనంతరం ప్రతి ఒక్కరం ఒక మొక్క నాటుదాం అనే నినాదంతో విద్యార్థులు ఉత్సాహంగా మొక్కలు నాటగా ఉపాధ్యాయ బృందం సహకరించారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలో గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయల్లో ఘనంగా ఆదివారం వేడుకలను నిర్వహించారు. పోలేపల్లి పంచాయతీలోని సాయినగర్‌లో గల ద్వారకామాయి శ్రీ షిర్డి సాయి సేవాశ్రమములో ఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ ఎండీ మన్నేటి నాగేశ్వరరావుస్రవంతి దంపతులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అలాగే పలు ఆలయాలలో సాయిబాబాల విగ్రహాలను ప్రత్యేక పూలతో అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాలలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలలో కమిటీ సభ్యులు కటకం హనుమంతరావు, కొదమూరి లక్ష్మణ్‌మూర్తి, సీనయ్య, శ్రీసిటి అధినేత గరికపాటి వెంకట్రావు, వీఏ డెవలపర్స్ అధినేత గరికపాటి ఆంజనేయప్రసాద్, కొర్లకుంట సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## మువ్వా విజయ్‌బాబుకు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** హైదరాబాద్‌లోని సచివలయంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మువ్వా విజయ్‌బాబును ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్మీరా అశోక్‌నాయక్, మద్ది వీరారెడ్డి, గోనె భూజంగరెడ్డి, చింతమళ్ళ రవికుమార్, కందుకూరి వెంకటనారాయణ, బానోత్ హరినాయక్, మెండే వెంకటేష్‌యాదవ్, భూక్య కళ్యాణ్, బానోత్ సాయి, గుగులోత్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాలేరునియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. అత్యవసం అయితేనే ఇంటి నుంచి బైటికి రావాలని, చిన్న పిల్లలు, వృద్ధులను ఎట్టి పరిస్థితుల్లోనూ బైటిక పంపకుండ ఉంచడమే మేలన్నారు. రైతులు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు,ప్రయాణికులు ప్రయాణంలో జాగ్రత్తలు వహించాలన్నారు. వర్షం కురుస్తుందని శిథిలావస్థ ఇండ్లు, చెట్ల కిందకు వెల్లకూడదన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను అధికారులు పునరావస కేంద్రాలకు తరలించి వారికి భోజన సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఇంటి పరిశరప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

## అత్యంత ఖరీదైన బొగ్గు రోడ్డు పాలు కాకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలి



**ప్రజాపక్షం/మణుగూరు:** కొత్తగా ఏర్పాటైన ఓ. సి 2 సైట్ దగ్గర నడుస్తున్న లక్ష్మీ మినరల్ క్రషర్ ద్వారా లారీలకు అందించే బొగ్గు లోడింగ్ విధులకు రాకపోకలు సాగించే కార్మికులకు ప్రాణ సంకటంగా మారిందని ఏరియా టి బి జి కె యస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి తెలిపారు. క్రషర్ ద్వారా లారీలకు అధిక లోడింగ్ అందిస్తున్నారని, ఆ లోడింగ్ రోడ్డు మార్గం ద్వారా వెళ్ళడం వల్ల అధిక లోడ్‌తో ఉన్న బొగ్గు కింద పడిపోతూ విధులకు వచ్చే కార్మికులకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. లారీలో ఉన్న బొగ్గు కింద పడి పోకుండా అనేక జాగ్రతలు తీసుకునే నిబంధనలు ఉండగా ఏ ఒక్క నిబంధన పాటించకపోవడం వల్ల ఈ దుస్థితి ఏర్పడుతుందని తెలిపారు. అనేక కష్ట నష్టాలకు ఓర్చి కష్టించి ప్రాణాలకు తెగించి తీసిన బొగ్గు రహదారి వెంబడి కిలో మీటర్ల దూరం మేరకు వృధాగా పడిపోతున్న పట్టించుకునే వారే లేకుండా పోయారని అయన తెలిపారు. రోడ్డు పై వృధాగా పడిపోతున్న బొగ్గు రాత్రి పూట విధులకు రాకపోకలు సాగించే వారికి మరింత ఇబ్బందిగా మారిందని రోడ్డుపై నల్లటి పెద్ద పెద్ద బొగ్గు పెళ్ళలు కంటికి కనపడక కార్మికులు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. కొండాపురం గని ద్వారా వచ్చే బొగ్గు లోడింగ్ ద్వారా కూడా ఇలాంటి పరిస్థితినే దాపురించిందని సంబంధిత అధికారులు దృష్టి సారించి రోడ్డు పై బొగ్గు పడకుండా జాగ్రత్తలు పాటించేలా తగు చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు



**ప్రజాపక్షం/పినపాక:** వాగులో చేపలు పట్టడానికి వెళ్ళి వ్యక్తి గల్లంతు అయిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం.. పినపాక మండలంలోని పోట్లపల్లి పంచాయితీ గ్రామనికి చెందిన పాయం నాగేశ్వరరావు (26) గ్రామ సమీపంలోని పెద్ద వాగు చెక్ డ్యాం వద్ద మరో వ్యక్తి కలిసి చేపలు వేటకు వెళ్ళారు. ఈ క్రమంలో వాగు వరద ఉధృతి పెరగడంతో మునిగిపోయారు. మరో వ్యక్తి ఈత కోట్టుకుని వాగు ఒడ్డుకు చేరుకున్నాడు. వాగులో పాయం నాగేశ్వరరావు మునిగిపోయాడని స్థానికులకు, కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కూమర్, ఎంపిడిఓ రామకృష్ణ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి, సహాయక చర్యలు చేపట్టారు. మృతుడి కోసం గజ ఈత గాళ్ళతో గాలింపు చర్యలు చేపట్టారు.

## మువ్వాను ఆశీర్వదించిన విజయమారుతీ శర్మ



**ప్రజాపక్షం/దమ్మపేట:** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా హైదరాబాద్ లోనీ నీటిపారుదల శాఖ కార్యాలయంలో మువ్వావిజయబాబు ఆదివారం బాధ్యతలు తీసుకున్న సందర్భంగా దమ్మపేటకు చెందిన ప్రముఖ వేద పండితులు విజయ మారుతి శర్మ మువ్వా విజయ్ బాబుకు వేదమంత్రోచ్ఛరణలతో ప్రత్యేక ఆశీర్వచనం అందించి శాలువాతో సత్కరించి, దీవించారు. రానున్న కాలంలో రాజకీయాల్లో మరింతగా ముందుకు వెళ్లి రాష్ట్ర ప్రజలకు సేవలు అందించాలని కోరారు.

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు...**

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా హైదరాబాద్‌లోని చాంబర్లో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా దమ్మపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు మువ్వాను కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో చిన్నంశెట్టి యుగేందర్, కక్కిరాల రమేష్, చాంబర్తి గోపిశాస్త్రి, సాయిల నరసింహారావు, మల్లేశ్వరరావు, సత్యనారాయణ, చిన్నంశెట్టి గోపి తదితరులు ఉన్నారు.

## ఘనంగా తీజ్ వేడుకలు



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** మండలంలోని మంగాపురం చిన్నతండాలో ఆదివారం తీజ్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జంబారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయాని చాటి చేప్పే పండుగ సందర్భంగా గిరిజనులు సంబురాలు నిర్వహించారు. మేళతాళాలలో, డప్పు, వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ వేడుకగా చేశారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా వేడుకను నిర్వహించారు. గిరిజనులు ఆరాధ్య దైవాలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంస్థ డీఈఈ కోటేశ్వరరావు, గిరిజన సంఘం ప్రతినిధులు పాల్తీయ రాజా, తేజావత్ కోటేశ్వరరావు, శివాజీ, రాంబాబు, వసంత్, రాము తదితరులు పాల్గోన్నారు. మండలం లోని అజయ్‌తండా లో తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తేజావత్ కిషోర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుండపోత వర్షం

**-ఉప్పొంగుతున్న వాగులు, వంకలు**
**-ముందస్తు చర్యలు చేపట్టిన అధికారులు**





**ప్రజాపక్షం/పినపాక:** పినపాక మండల వ్యాప్తంగా అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఎడతెరపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షం కారణంగా జనజీవనం స్తంభించి అస్తవ్యస్తంగా మారింది. ఇంట్లో నుంచి కాలు బయట పెట్టనీయలేని పరిస్థితి నెలకొంది. మరోపక్క ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షంతో పలుచోట్ల పంట పొలాలు నీట మునిగాయి. ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నందున ఎగువ నుంచి వచ్చే నీటి ప్రవాహంతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులు దాటలేక ప్రజలు ఆయా గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇన్నాండ్లు జోరు వర్షాలు లేక వెలవెలబోయిన చెరువులు, కుంటలు కొత్త నీటి రాకతో కళకళలాడుతున్నాయి. గ్రామాల్లో ప్రజల వర్షపు నీరు రోడ్లపై ప్రవహించడంతో పల్లెల్లో చేపల సందడి వాతావరణం నెలకొంది. మరి కొన్నిచోట్ల వర్షపు నీరు ఎక్కువగా రావడంతో వాగు ప్రవాహానికి పంట పొలాలు, రోడ్లు కోతకు గురయ్యాయి. ముఖ్యంగా మంపు గ్రామాలైన చింతల బయ్యారం, భూపతిరావుపేట, రావిగూడెం, టి.కొత్తగూడెంతో పాటు పలు గ్రామాల్లో గోదారమ్మ పరవళ్ళు తొక్కుతుంది. దీంతో వివిధ గ్రామాలకు ప్రజలు బాహ్య ప్రపంచాన్ని విడిచారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరద నీరు వస్తుండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యారు. ఎగువ నుంచి వచ్చే వరద నీరు ఏ క్షణంలోనైనా గేట్లు ఎత్తివేసే అవకాశం ఉండడంతో పినపాక మండలంలో వాగులు, వంకలు మరింత ఉగ్రరూపం దాల్చే అవకాశం ఉండడంతో అప్రమత్తంగా ఉండాలని పలు అధికారులు, ప్రజా ప్రతినిధులు సూచిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. అదే విధంగా ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు నిరంతరం వరదలపై సమీక్ష నిర్వహిస్తున్నారు. ఎప్పటికప్పుడు మండలంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## భారీ వర్షానికి కూలిన రేకుల ఇల్లు

**-కాపాడిన సింగరేణి కార్మికుడు**
**-నిరాశ్రయులైన గోగుల జయలక్ష్మి కుటుంబం**
**-ఔదార్యం చాటుకున్న బౌద్ధం సంఘం నాయకులు**



**ప్రజాపక్షం/మణుగూరు:** గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని విఠల్ రావు నగర్ లో శనివారం రాత్రి ఒక రేకుల షెడ్డు కూలి గోగుల జయలక్ష్మి ఆమె కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు. భర్త లక్ష్మయ్య మృతితో జయలక్ష్మి కూలి నాలీ చేసుకుని ఇద్దరు కుమార్తెలు లలిత, తులసి లను పోషించుకుంటూ రేకుల షెడ్డులో నివసిస్తోంది. భారీ వర్షం ఆమె పాలిట శాపం అయింది. ఆకస్మికంగా రేకుల షెడ్డు కూలి పోయింది. కాగా అర్ధరాత్రి రేకుల షెడ్డు కూలిపోయినప్పుడు గమనించిన ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ బాధిత కుటుంబాన్ని మణుగూరు ఓసి సింగరేణి కార్మికుడు మందా కోటేశ్వరరావు (ఎలక్ట్రీషియన్) భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా దిక్కుతోచని స్థితిలో ఉన్న వారిని కాపాడడంతో ఆయన్ని విఠల్ రావు నగర్ వాసులు అభినందించారు. సంఘటన సమాచారం తెలుసుకున్న బౌద్ధం అభిమాన సంఘం నాయకులు పూర్వ విఠల్ రావు నగర్ వాసి ఐఎఫ్‌టియు నాయకులు ఏ.మంగీలాల్ 3000 రూపాయలు, విఠల్ రావు నగర్ వాసులు సామాజిక కార్యకర్తలు 1500 రూపాయలు నిరాశ్రయులైన జయలక్ష్మి కి ఆదివారం ఉదయం నగదును అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంగీ లాల్ మాట్లాడుతూ భారీ వర్షాలకు రేకుల షెడ్డు కూలి నిరాశ్రయులైన జయలక్ష్మి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని కోరారు. ఈ విషయమై బాదిత కుటుంబంతో ఎమ్మెల్యేని కలుస్తామని తెలిపారు. అలాగే సామాజిక కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్ నిలుస్తున్న మణుగూరు మరియు ఇతర ప్రాంతాలకు చెందిన స్వచ్ఛంద సంస్థలు జయలక్ష్మి కుటుంబానికి అండగా నిలవాలని పత్రిక ముఖంగా కోరారు. జయలక్ష్మి కి ఆమె కుమార్తెలకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బౌద్ధం అభిమానులు, స్థానికులు మందాకృష్ణ, జె. శ్రీకాంత్, సత్తిబాబు, పోచమ్మ, అన్నపూర్ణ, ఇందిరా, మంజుల, భవాని, లక్ష్మి పాల్గొన్నారు.

## జలవలయంలో బట్టుపల్లి..!

**-ఇళ్లలోకి నీళ్లు వచ్చినా పట్టించుకోని అధికారులు**
**-తీవ్ర ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు**






**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీలో సైడ్ డ్రైనేజీలు లేకపోవడం వలన వర్షం పడినప్పుడల్లా చాలా రోడ్లు జలమయం అవుతున్నాయి. సరైన డ్రైనేజీలు లేకపోవడంతో ఇళ్లలోకి వరద నీరు చేరుతున్నాయని దీనివల్ల గ్రామస్తులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం రాత్రి పడిన భారీ వర్షానికి కొంత మంది ఇళ్ళు పూర్తిగా జలమయం కాగా, తలదాచుకోవడానికి చోటు లేకుండా అయిందని, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రతి సంవత్సరం చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. బట్టుపల్లి గ్రామం పంచాయతీ అధికారులు సైడ్ కాలువలు తవ్వి నీళ్లు పోవడానికి తూరలు వేయకుండా తమ గోడు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. వర్షం పడినప్పుడల్లా నీళ్లన్ని తమ ఇళ్లలోకి వచ్చి చేరుతున్నాయని వాటితో పాటు పాములు, తేళ్లు వస్తున్నాయని చెబుతున్నారు. బాధితులు ఎన్నో సంవత్సరాల నుండి ఈ సమస్యను అనుభవిస్తున్నామని ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి పరిష్కారం చూపడం లేదని ఇకనైనా తమ సమస్యను పరిష్కరించాలని బాధితులు అధికారులను వేడుకుంటున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జరభద్రం..!

- మొదలైన జలుబు, దగ్గు, జ్వరం
- పెరుగుతున్న విష జ్వరాలు, హెపటైటిస్ - ఏ
- కష్టంగా మారిన కరోనా, జలుబు గుర్తింపు
- పట్టిపీడిస్తున్న శ్వాసకోశ, జీర్ణాశయ సమస్యలు
- శ్రద్ధ, పరిశుభ్రతే నివారణ ఆయుధం







**ప్రజాపక్షం/భద్రాచలం :** వానలు జోరుగా పడుతుండటంతో సీజనల్ వ్యాధులు పంజా విసురుతున్నాయి. వర్షాకాలంలో తడిసిపోయి నిమ్మెక్కిన వాతావరణ కారణంగా ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. మరో ప్రక్క పెరిగిన వర్షాలకు చెత్తా చెదారం పెరిగిపోయి, తడిచెత్త కుళ్లిపోయి, కాలువల్లో ముగురు నీరు నిలిచిపోయి దోమలకు నియంగా మారుతున్నాయి. తద్వారా ఆ దోమలు కుట్టడంతో ప్రజలు విష జ్వరాల భారిన పడుతున్నారు. వీటితో పాటు గొంతునొప్పి, తలనొప్పి, జ్వరం, శ్వాసకోశవ్యాధులు, జీర్ణశాయ వ్యాధులు పట్టి పీడిస్తున్నాయి.

**ఇదే వివిధ రోగాలు సోకే సమయం...**

ఎడతెరిపిలేని వానలు కురుస్తుండటంతో వాతావరణం ఒక్క సారిగా తేమబారి పోయింది. ఎక్కడ చూసిన నిల్వనీరు, తడిసిపోయిన పరిసరాలే దర్శనమిస్తున్నాయి. కొన్ని రోజులుగా ఇదే తరహా వాతవరణ ఉండటంతో రోగాలకు కారణమవుతోంది. తడి వాతావరణం కారణంగా గాలి కూడా పూర్తితేమతో వీస్తుండటంతో ఊపిరితిత్తుల్లో తేమ చేరుతోంది. దీంతో మొదట దగ్గుమొదలవుతోంది. దానికి తోడు తలనొప్పికి మొదలై రెండు రోజుల్లోగా జ్వరం భారిన పడుతున్నారు. వెంటనే శ్వాస సంబంధిత వ్యాధులకు దారితీస్తోంది. ఇదిలా ఉండగా తీసుకున్న ఆహారం సరిగా జీర్ణం కాగా జీర్ణసంబంధిత వ్యాధులు వస్తున్నాయి. విరేచనాలు, వాంతులు మొదలువుతున్నాయి. వీటితో పాటు విష జ్వరాలు సోకుతున్నాయి. ఈ వ్యాధుల వల్ల యుక్త వయసులో ఉన్న వారిలో రోగనిరోదక శక్తి అధికంగా ఉంటుందని, వృద్ధులు, చంటి పిల్లలు ఈ వ్యాధుల వల్ల ప్రమాదాల భారినపడే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

**దోమకాటుతో...**

ప్రస్తుత వాతావరణ పరిస్థిల దృష్ట్యా దోమలు వృద్ధి చెందుతున్నాయి. ప్రధానంగా దోమకాటు వల్ల ప్రజలు విష జ్వరాలభారిన పడుతున్నారు. టైఫాయిడ్, మలేరియా, డెంగీ వంటి జ్వరాలు కొన్నిసార్లు ప్రాణాంతకంగా మారుతున్నాయి. ఇదిలా ఉండగా దేశవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ అనే ప్రాణాంతక జ్వరం సోకుతోంది. డెంగీ జ్వర లక్షణాలతో ఉండే స్క్రబ్ పైఫస్ జ్వరం ఒక పట్టాన తగ్గతు, ఇది అత్యంత ప్రాణాంతకమైందిగా వైద్యులు అభివర్ణిస్తున్నారు. ఇదిలా ఉండగా నీరు కూడా కలుషితమతోంది. బోర్లు, మిషనభగీరథ పైపుల ద్వారా వచ్చే నీళ్లు అక్కడక్కడా లీకులవడంతో మంచినీరు కలుషితమవుతోంది. దీంతో హైపటైటీస్ ఏ వ్యాధి భారిన ప్రజలు పడుతున్నారు.

**కష్టంగా మారిన కరోనా, సాధారణ జలుబు...**

కరోనా మహమ్మారి దేశాన్ని దేశాన్ని పట్టిపీడించింది. దీని ద్వారా జనం అతలాకుతలమై పోయారు. కరోనా పరీక్షలు నిర్వహించే సమయంలో జలుబు అధారంగా నిర్వహిస్తున్నారు. కాగా సాధారణ జలుబు ఉన్నప్పటికీ కరోనా స్టిప్ టెస్టులో పాజిటివ్ చూపుతోంది. ఇదే పెద్ద ఇబ్బందిగా మారింది. వర్షా కాలంలో జలుబు చేయడం సహజమే. జలుబుతో పాటు తేమ వాతావరణానికి తగ్గ జత కావడంతో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని వైద్యులు కరోనా పరీక్షలు చేయించే అవకాశం లేకపోలేదు. అయితే సాధారణ ఫ్లూ విషయంలో కూడా కరోనా టెస్టు చేస్తే పాజిటివ్ అని గతంలో రావడంతో ఇప్పుడు జలుబు విషయంలో జనం భయపడుతున్నారు. ఇంటివద్దే ఉండి టాబ్లెట్లు వాడుతూ కశాయాలు తాగుతూ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వీటికి తగ్గకపోతే నిమ్ముకు దారితీసే అవకాశం ఉంది. అందుకే జలుబు విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. జలుబు, దగ్గు, జ్వరం మొదవగానే వైద్యులను సంప్రదించి సలహా మేరకు కామెర్లు, టైఫాయిడ్, మలేరియా, డెంగీ, స్క్రబ్ టైఫస్, లెప్టోసిరోసిస్, హెపటైటీస్ పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.

### పరిశుభ్రతే ఆయుధం...

సీజనల్ వ్యాధు నివరణకు పరిశుభ్రతే ప్రధాన ఆయుధమని, జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు దరిచేరకుండా చూసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

* చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. తద్వారా అతిసార, సీజనల్ వ్యాధులను దూరం చేయవచ్చు
* తీసుకునే ఆహారం, తాగేనీటి విషయంలో జాగ్రత్తలు తప్పని సరీ. కలుషిత ఆహారం, నీటికి దూరంగా ఉండటం వల్ల డయేరియా, ట్రైఫాయిడ్ జ్వరాల నుండి రక్షణ పొందవచ్చు
* డెంగీ, మలేరియా జ్వరాలు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దోమకాటుకు గురికాకుండా చూసుకోవడంతో పాటు వీలైనంత వరకు దొంతెరలను వాడాలి. విషపూర్తి రసాయనాలు, కాయిల్ వాడకుండా సహజసిద్ధంగా దోమలనివారణకు చర్యలు తీసుకుంటే మరింత మంచిది.
* పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని, ఇంటి పరిసరాల్లో కొబ్బరి బోండాలు, టైర్లు, పూల కుండీలు, డ్రమ్ముల్లో నీలు నిల్వ ఉండకుండూ చూసుకోవాలి.చెత్తా చెదారం పేరుకుపోకుండా జాగ్రత్త పడాలి.
* వీలైనంత వరకు తాజా ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కాచి చల్లార్చి వడగట్టిని నీటిని తీసుకోవడం మేలు.
* పానీపూరి, పండ్ల రసాలు, ఇతర జంక్ పుడ్‌లకు దూరంగా ఉండాలి. ఈ సీజన్‌లో ఫ్రిజ్‌లో పెట్టిన ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లో తీసుకోరాదు.
* వీలైనంత వరకు మాస్కులు ధరించడం మంచిది. తద్వారా సాధారణ జలుబు, ఫ్లూ వంటి శ్వాసకోశ వ్యాధుల భారి నుండి రక్షించబడే అవకాశం ఉంది. మంకీఫాక్స్ వ్యాధి రాకుండా చూసుకోవచ్చు.
* పిల్లలు ఎక్కువగా వర్షంలో తడవకుండా చూసుకోవాలి. తప్పని సరీ పరిస్థితుల్లో వర్షంలో తడిసి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. జలబు లక్షణాలు కనిపిస్తే ఆవిరి పట్టడం ద్వారా ఇబ్బంది తొలగిపోతుంది.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/సుజాతనగర్:** ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉదృతంగా ప్రవహిస్తూ రోడ్లపై కి నీరు చేరే అవకాశం ఉందని, కావున కాలి నడకన, వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.కె జుబేదా బేగం అన్నారు. ఆదివారం సుజాతనగర్ మండలంలో పలు చోట్ల ప్రమాదకర ప్రదేశాలను పరిశీలించి ప్రజలకు తగు జాగ్రత్తలను తెలిపారు. పోలీస్ యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు చెరువులు, వాగులు నదులు వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, వరదల్లో చిక్కుకొని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి పోలీస్ శాఖ తరపున 24/7 అందుబాటులో ఉంటామని, ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు సేవలను పొందాలని తెలిపారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టిన చర్యలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## అత్యవసరం అయితే తప్పా బయటకు రావద్దు



**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండల పరిధిలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరకగూడెం ఎస్ఐ రాజేందర్ విజ్ఞప్తి చేశారు. ఊళ్ళల్లో ఉన్న స్తంభాల దగ్గరికి వెళ్ళకూడదని, వరదలకు చేపలకు వెళ్లడం కానీ, కాలువలు దాటడం గాని, వాగులు దాటడం గాని ఎట్టి పరిస్థితుల్లో చేయరాదని ఆయన తెలిపారు. ప్రజలు వర్షాలకు అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి సమస్యలు ఉన్న తక్షణమే పోలీస్ వారికి తెలపాలని ఆయన సూచించారు.

## చీకట్లో వెలుగులు నింపిన సింగరేణి



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండలం మున్సిపాలిటీ పరిధిలోని ఆదివాసి భూ నిర్వాసిత గ్రామం కొత్త కొండా పురంలో పలు సమస్యలను సింగరేణి యాజమాన్యానికి వివరిస్తూ , వీధి లైట్లు లేక గ్రామస్తులము ఇబ్బంది పడుతున్నామని, వీధిలైట్లు లేక బయట తిరగాలంటే ముఖ్యంగా వర్షా కాలం కావడంతో పాములు, తేళ్లు తిరుగు తుండడంతో ప్రాణ భయంతో రోడ్ల మీదికి రావాలంటే ప్రాణాలు అరచేతులలో పెట్టుకొని తిరగాల్సి వస్తుందని, మా భూములు ఇచ్చి రాష్ట్రానికి వెలుగులు నింపుతున్నప్పటికి మా గ్రామం అంధకారంలో ఉందని తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆదివాసీ ల్యాండ్ లుజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోడి నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ సోడే రవి కుమార్ సింగరేణి వారిని కోరగా వెంటనే స్పందించిన సింగరేణి అధికారులు ఆదివారం వీధి లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని దీంతో పాటు ఇతర డ్రైనేజి పనులను కుడా త్వరితగతిన పూర్తి చేస్తారని తమకు నమ్మకం ఉందని తెలుపుతూ, వీధిలైట్ల ఏర్పాట్లకు తక్షణమే స్పందించిన సింగరేణి మణుగూరు జనరల్ మేనేజర్ దుర్గం రామ్ చందర్‌కి, ఎ.జి.యమ్‌సివిల్ వెంకటేశ్వర్లుకి , ఏరియా వర్క్ షాప్ ఇంజినీర్ మధు బాబుకి, విజయ్ పాల్‌కి మరియు సహకరించిన ఇతర సింగరేణి, టి.స్.యన్.పి.డి.సి.యల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# స్ట్రిక్ట్‌గా కొత్త ట్రాఫిక్ రూల్స్..!

**-నిబంధనలు అతిక్రమిస్తే జేబులకు చిల్లు ఖాయం**
**-మైనర్‌కు వాహనం ఇస్తే రూ.25వేలు ఫైన్**
**-ట్రాఫిక్ రూల్స్ పాటించాలి**
**-వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు**



**ప్రజాపక్షం/వైరా:** ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు అన్నారు. ప్రజాపక్షంతో ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు మాట్లాడుతూ నూతన చట్టాలు అమలులోకి వచ్చాయని, అతివేగంగా, నిర్లక్ష్యంగా, మద్యం మత్తులో వాహనం నడపడం, మైనర్లకు వాహనం ఇవ్వడం నేరం. తమ కుటుంబాలను గుర్తు చేసుకొని వాహనాలను నియమ నిబంధనల ప్రకారం నడిపించాలని అన్నారు. రోడ్డు ప్రమాద నివారణకు ఇప్పటికే ఫైన్‌లు వేయడం జరుగుతుంది. ప్రతి ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు చేయడం, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం పోలీసులు ఆధ్వర్యంలో జరుగుతుంది. ఇప్పుడు వచ్చిన కొత్త నిబంధనలను అమలులోకి తీసుకొచ్చాయి. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా యువత మరణిస్తున్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి ఖచ్చితంగా తెలుసుకోవాలి. మద్యం మత్తులో అతివేగంగా పోకుండా ఉండేలా రంగం సిద్ధం చేస్తున్నారు. కొత్త రూల్స్‌తో కఠిన నిబంధనలు అమలులోకి వచ్చాయి. రూల్స్ బ్రేక్ చేసే వాహనదారులకు భారీగా ఫైన్ విధించనున్నారు. అతివేగంగా వెళ్లే వాహనాలు కెమెరాల ద్వారా నెంబర్ ప్లేట్లను క్యాప్చర్ చేసి జరిమానాలు విధించడం జరుగుతుంది. మైనర్‌లకు వాహనాలు ఇవ్వవద్దు. మైనర్‌లు వాహనం నడిపితే వారికి రూ.౨౫వేలు ఫైన్ విధించడం జరుగుతుంది. మైనర్‌కు 25 ఏళ్ల వయసు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ రాకుండా ఆంక్షలు ఉంటాయి.

**మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరం...**

మద్యం మత్తులో వానలు నడపడం వలన ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని ముఖ్యంగా యువత మద్యానికి దూరంగా ఉండి మత్తులో వాహనాలు తోలకుండా ఉండాలని మనం సురక్షితంగా వాహనాలను ప్రయాణిస్తే మన కుటుంబం కూడా సురక్షితంగా ఉంటుందని అన్నారు. మద్యం తాగి వాహనాలు పట్టుబడితే నూతన చట్టాలు ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**సెల్‌ఫోన్ డ్రైవింగ్ వద్దు...**

వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు నిద్ర వస్తే వాహనాలు ప్రక్కన ఆపి రెస్ట్ తీసుకొని పోవాలి. అనారోగ్య సమస్యలు ఉన్నవారు టెన్షన్ పడుతున్నప్పుడు లేదా అలసిపోయినప్పుడు వాహనం నడపడం మంచిది కాదు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్ట్ ధరించి వాహనాన్ని నడిపించాలి. మూలమలుపుల వద్ద నెమ్మదిగా ప్రయాణించాలి. వాహనాలు ఓవర్‌టేక్ చేయడం మనకు ప్రమాదకరమని ప్రతిఒక్కరూ గ్రహించాలి. సెల్‌ఫోన్ డ్రైవింగ్ వద్దు. అది ప్రమాదాలకు గురిచేస్తుందని వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు అన్నారు.

# ఘనంగా శ్రీక్రిష్ణపాల పోచమ్మ బోనాలు

**-బోనాలు ఎత్తిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాల్గో వార్డులో ఆషాడ మాసం సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ పాల పోచమ్మ తల్లి బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా పట్టణంలో బోనాలు ఎత్తుకొని పెద్ద ఎత్తున ఊరేగింపు చేశారు. ఈ బోనాలు ఉత్సవాల్లో స్థానిక రింగు రోడ్డు వద్ద పాల్గొన్న వైరా ఎమెమ్మ్యే రాందాస్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ బోనాలు ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాంప్రదాయంగా యాదవ బజార్ నిర్వాహకులు శ్రీకృష్ణ పాల పోచమ్మ తల్లి బోనాలు నిర్వహించడం ఎంతో శుభపరిణామం. ఆ తల్లి అందరిని చల్లంగా చూసి ఆయురారోగ్యాలతో ఉండేవిధంగా సిరి సంపదలతో సంతోషంగా ఉండేలా చూడాలని అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బోనాలు అంటే వైరాలో యాదవ వజార్ గుర్తొస్తుందని ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని, ఆ తల్లి అందరిని చల్లగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరు సీతారాములు, పొదిలి హరినాథ్, దార్న రాజశేఖర్, బోళ్ళ గంగారావు, కొప్పురావూరి సుమంత్, పమ్మి అశోక్, కట్ల సంతోష్, చెరుకూరు కిరణ్, వాడపల్లి రామారావు, దొంతెబోయిన కిషోర్, బోళ్ళ శ్రీనివాసరావు, రాహుల్, పలువురు యాదవ కాలనీ మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల నిలయంగా సంక్షేమ హాస్టల్స్

**పూర్తిస్థాయి సంక్షేమ అధికారులను నియమించాలి**



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** సమస్యల నిలయాలుగా సంక్షేమ హాస్టల్‌లో కొట్టుమిట్టాడుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ ఫహీమ్ దాదా అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా సంక్షేమ హాస్టల్‌లో సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఫహీమ్ మాట్లాడుతూ పూర్తిస్థాయి వార్డెన్‌లు లేక సంక్షేమ హాస్టల్‌లో సమస్యలతో విలయతాండవం చేస్తున్నాయని, సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో విద్యారంగం తీవ్రంగా నష్టపోయిందని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా సమస్యల నిలయంగా ఉన్నాయని నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనబడుతుందని, తక్షణమే జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పివో స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లావ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపద్యంలో జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్‌లో నీరు చేరుకొని అస్తవ్యస్థంగా మారాయని, తక్షణమే అధికారులు స్పంఇంచి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. హాస్టల్‌లలో చదువుకునే విద్యార్థులు పేద, గిరిజన విద్యార్థులని, సరైన సౌకర్యాలు లేక వార్డెన్‌లు అందుబాటులో లేకపోవడం వలన విద్యార్థులు అనారోగ్యపాలు అవుతున్నారని అన్నారు. వెంటనే జిల్లా సంక్షేమ ఉన్నతాధికారులు స్పందించి హాస్టల్‌లను సందర్శించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటాలు ఆడితే ఊరుకునేది లేదని, సంక్షేమ హాస్టల్‌లో సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మజ్జిగ రణధీర్, చందు, జనార్ధన్, నాగరాజు, విజయ్‌కాంత్ పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన మువ్వా విజయ్‌బాబు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర నీటి పారుదల శాఖ అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా మువ్వా విజయ్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఇరిగేషన్ కార్యాలయంలో ఛైర్మన్‌గా మువ్వా విజయ్‌బాబు ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్ర మాణస్వీకారోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రెవె న్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై బాధ్యతలు చేపట్టిన మువ్వా విజయ్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య, డిసిఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, చింతనిప్పు కృష్ణచైతన్య, పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మిత్రబృందం మువ్వాకు జ్ఞాపికను అందజేశారు.

## వీరభద్రాచారికి డాక్టరేట్ ప్రదానం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఆయుర్వేదంలో విశిష్ట సేవలు అందించి నందుకు గాను ఖమ్మం జిల్లాకు చెందిన రామడుగు వీరభద్రాచారికి ఐకానిక్ పీస్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. న్యూఢిల్లీలోని రఫీ మార్గ్ కానిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా లో జరిగిన కార్యక్రమంలో ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్ న్యూఢిల్లీ వారిచే వీరభద్రాచారికి టిబెటెన్ పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ ఆచార్య యోషి పుంట్సోక్స్ చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీకి చెందిన రామడుగు వీరభద్రాచారి ఆయుర్వేద వైద్యునిగా నిరుపేద, మధ్యతరగతి వర్గాల వారికి సుమారు 430 మందికి సురక్షిత కాన్పుల వైద్య సేవలు అందించారు. ఆయన అందించిన వైద్య సేవలకు గాను ఈ అవార్డును అందజేశారు. వీరభద్రాచారి 1984లో గ్రామ అధికారిగా, పట్వారీగా, 2000 సంవత్సరంలో రెవెన్యూ గ్రామ పరిపాలన అధికారిగా, గ్రామ అభివృద్ధి అధికారిగా, 2017లో రిజర్వు పంచాయితీ అధికారిగా వివిధ హోదాలలో పనిచేసి పదవీ విరమణ పొందారు. అల్లోపతి వైద్యం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వంశపారంపర్యంగా వైద్య సేవలను అందించారు. గతంలో వీరభద్రాచారి సంఘం అకాడమీ వారిచే నేషనల్ యూనివర్సిటీ అవార్డు, ది టార్గెట్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి రవీంద్ర నాథ్ ఠాగూర్, ప్రైడ్ అవార్డులు 2024, విశ్వకర్మ లెజండరీ అవార్డు, హాస్యం ఆర్టిస్ట్ యూనియన్ వారి గౌరవ డాక్టరేట్‌ను పొందారు. డాక్టరేట్‌ను పొందిన వీరభద్రాచారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి విజయ్ సంప్లా, రాజ్యసభ సభ్యులు నరేష్ బన్సాల్, ఐపిఎస్ అధికారి సచిన్ గుప్తా, నేపాల్ రాష్ట్ర పునర్ స్థాపన మంచ్ బిష్ణు ప్రసాద్ బర్యల్, అంతర్జాతీయ సింగర్ బ్రహ్మపాల్, ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్ ఛైర్‌పర్సన్ సుస్మిత, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/వైరా:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ వైద్యులు చీకటి భారవి అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన వైద్యశిబిరంలో డాక్టర్ భారవి మాట్లాడుతూ ముసురు వర్షాలు వలన దోమలు, ఈగలు, ఫంగస్ లాంటి వాటివలన డెంగీ లక్షణాలు కూడిన జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో వైద్యరంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, మాదినేని రజిని, గుడిమెట్ల మోహన్‌రావు, పాసంగులపాటి చలపతిరావు, కోట ప్రేమ్‌కుమార్, కంభంపాటి సత్యనారాయణ, మల్లెంపాటి ప్రసాద్, శీలం నారాయణరెడ్డి, మందడపు నాగేశ్వరరావు, అనుమోలు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా గురుపౌర్ణమి



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో గురుపౌర్ణమి ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి వైరాలో ఉన్న రెండు సాయిబాబా మందిరాల వద్ద భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని పూజలు నిర్వహించారు. గురుపౌర్ణమికి ముందు మాల ధరించిన వారు ప్రత్యేక పూజలు నిర్వమించి మాలను ముగించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వాదం అందించారు. వైరాలోని 5వ వార్డులో ఉన్న షిరిడి సాయిబాబా మందిరం నందు జరిగిన లడ్డు వేలంపాటలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డుకి చెందిన ఇలాసాగరం నరేష్, మౌనిక దంపతులు రూ.12వేలకు లడ్డు వేలంపాటను దక్కించుకున్నారు. ఉదయం నుంచే భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

# నాసిరకం నిర్మాణాలతో కుంగిన తారురోడ్డు

**-ప్రమాదకరంగా మారిన రహదారి**
**-రాకపోకలకు అంతరాయం**





**ప్రజాపక్షం/కల్లూరుః** గత సంవత్సరం క్రితం చెన్నూరు ఎర్ర బోయిన పల్లి మీదుగా ఆంధ్రకు వెళ్లేందుకు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ. రెండు కోట్లు నిధులతో నిర్మాణాలు చేపట్టారు. ప్రజల సౌకర్యార్థం ఆంధ్ర తెలంగాణకు ప్రయాణాలకు అనుకూలంగా ఉన్న అనుసంధాన మైన రహదారి రూ రెండు కోట్లు నిధులు తో చేపట్టారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి గాను ఎర్రబోయినపల్లి, ఊర చెరువు కట్టపై నిర్మించిన బిటి రహదారి కృంగిపోవడంతో ప్రమాదకరంగా మారిందని ఈ నిర్మాణం నాసిరకంగా నిర్మించినందువలనే కృంగిపోయిందని దీనివలన ఈ రహదారిపై ప్రయాణించేందుకు రాకపోకలు చేసేందుకు ప్రయాణికులు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని గుత్తే దారిపై చర్యలు తీసుకోవాలని నాసిరకం మట్టి వాడినందుని కుంగిపోయిందని కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని వృధా చేశారని మట్టిపాలు చేశారని వర్షానికి రెండు కోట్లు నీటిలో కొట్టి పోయాయని కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో ఆరోపించారు. ఉన్నతాధికారులు విచారించి పునర్నిర్మాణం చేయాలని అధికారులను కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సత్యంబాబు కె.వి.ఆర్, పోట్రు సత్యం, మట్టా రామకృష్ణ, శ్రీను, తాళ్ల వెంకటేశ్వర్లు, సాంబ నల్లజాల మంగపతి రావు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బురదమయంగా డబుల్ బెడ్రూం రహదారి

**-పట్టించుకోని అధికారులు**
**-ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు**



**ప్రజాపక్షం/కూసుమంచి :** మండల కేంద్రానికి సమీపంలో ఉన్న కూసుమంచి డబల్ బెడ్ రూమ్ లకు రహదారి లేక ప్రజలు అనేక ఇక్కట్లకు గురవుతున్నట్లు తెలుపుతున్నారు. గత రెండు సంవత్సరాల నుండి డబల్ బెడ్ రూమ్ లు మంజూరు చేసిన అధికారులు ఇప్పటివరకు నడవడానికి రహదారిని కూడా సక్రమంగా ఏర్పాటు చేయలేదని వర్షం వస్తే పీట్ లోతు బురద ఇంకా వరదలో దిగబడి పిల్లలు పెద్దలు మహిళలు వృద్ధులు నడుస్తున్నారని, ఈ వర్షాకాలం సీజన్ లో దోమలు ప్రబలి డెంగ్యూ ఫీవర్ లాంటి జ్వరాలకు గురై ఏ ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కూసుమంచి డబల్ బెడ్ రూమ్ ప్రజలకు రహదారి సౌకర్యం అంతర్గత రోడ్డు సౌకర్యం కల్పించాలని, బిజెపి కూసుమంచి మండల నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి కోరుతున్నారు. అధికారులు స్పందించకుంటే మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆదివారం నాడు డబల్ బెడ్ రూములు సందర్శించిన ఆయన రానున్న కాలంలో ప్రజా సమస్యలపై పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమాలు ఆయనతోపాటు యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి నరేష్, అధ్యక్షులు మందా చంద్రశేఖర్ గౌడ్, నాయకులు శంకర్ నాయక్, బద్దం వెంకట్ రెడ్డి, దుర్గారావు, గుండా విజయ పాల్ రెడ్డి, పిట్టల వేణు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పోశారు.. మట్టి పోయడం మరిచారు...





**ప్రజాపక్షం/ తల్లాడ :** మండల పరిధిలోని మల్లవరం ఎస్సీకాలనీలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. సిసి రోడ్డు వేసిన సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ పోయకపోవడంతో చిన్న పిల్లలు స్కూల్‌కి వెళ్లాలంటే అటు దారి లేక ఇటు దారి లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. ద్విచక్రవాహనదారులు, పాదచారులు నడవాలన్నా అన్ని విధాలుగా ఇబ్బంది పడుతున్నారు. సిసి రోడ్డు అయితే వేశారు గాని మట్టి పోయడం మరిచి పోయారని ప్రజలు మండిపడుతున్నారు దీని మూలంగా వర్షానికి వరద నీరు, డ్రైనేజి నీరు నిలబడి దుర్వాసన వెదజల్లటంతో పాటు దోమలు, చీడపురుగులు, పాములకు అవాసంగా మారాయి. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి నూతనంగా నిర్మించిన సిసిరోడ్లకు సైడ్ గ్రావెల్‌ను వేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## 26న జరిగే పివోడబ్ల్యూ జిల్లా 7వ మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/కారేపల్లిః** తల్లి గర్భంలోనే ఆడపిల్లలను పురిటితోనే హత్యలు చేసిన కూర్ర సమాజం మనది. పితృ స్వామిక భావాలకు ఆవాసమైన దేశం మనది. ఒక ప్రక్క కోట్లాది మంది స్త్రీలు దారిద్ర్యంతో అర్ధాకలితో అనారోగ్యంతో రక్తహీనత వివక్షతతో ఇంట బయట హింసతో తీవ్రమైన మానసిక ఒత్తిడితో వరకట్న హత్యలతో నిత్యం స్రీలు వేలాది మంది బలవుతున్నారు. పొట్ట గడవక కన్న బిడ్డలను అమ్ముకునే పరిస్థితి నేడు దేశంలో ఉంది. సమానత్వం స్త్రీ విముక్తి కోరుకునే ఏ ఒక్కరు ఇలాంటి పరిస్థితిని సహించరు. వ్యతిరేకించకుండా ఉండలేరు. అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం హిందుత్వ సామ్రాజ్యవాద జడలు ఒప్పుకొని వికటాసం చేస్తుంది. గొంతెత్తిన వారిపై అన్ని రకాల హస్తిత్వాలపై దాడికి తెగబడుతుంది. ప్రశ్నించిన వారిని గొంతులు నలిపివేస్తుంది. అమాయక ఆదివాసి గిరిజన మహిళలను సభ్యసమాజం తల దించుకునే విధంగా మణిపూర్‌లో మహిళలపై మానభంగాలు హత్యలు గ్రామాలపై పడి దాడులు లూటీలు చేసి ఆదివాసి మహిళలను ఊరేగించిన ఘనత మోడీ ప్రభుత్వానిది హిందూ మతోన్మాదం సామ్రాజ్యవాదాలకు దేశాన్ని తాకట్టు పెట్టింది. సామ్రాజ్యవాద దోపిడిని తీవ్రతరం చేసింది. ఇలాంటి తరుణంలో ఈ నెల26వ తేదీన ఖమ్మం జిల్లా రూరల్ మండల కాసిరాజుగూడెంలో జరుగు ప్రగతిశీల మహిళా సంఘం పివోడబ్ల్యూ 7వ జిల్లా మహాసభలను జరుపుకుంటుందని, ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గాదె ఝాన్సి, అక్క అందే మంగ అక్క, టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పి.మ పాల్గొని ప్రసంగిస్తారని, కావున ప్రజలు ప్రజాస్వామిక వాదులను మహిళాలోకాన్ని కోరారు.




## అత్యవసరమైతే బయటకు రండి : మదన్‌లాల్



**ప్రజాపక్షం/కారేపల్లిః** భారీ వర్షాల నేపధ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బానోతు మదన్‌లాల్ అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారనంగా తెలంగాణ ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. అధికారులు హెల్ప్‌లైన్ సెంటర్‌లు ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరులోని ఆదివారం శ్రీ షిరిడి సాయి రామ ధ్యాన మందిరం నందు గురు పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున సుప్రభాతం, ఉదయం ఏడు గంటలకు జలాభిషేకం, 11 గంటలకు పంచామృత అభిషేకం, అనంతరం సాయిబాబా హారతి 12:30 గంటలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ పూజారి ఎలమంచిలి మధుసూదనా శర్మ పూజలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఎన్సిహెచ్ శేషాచార్యులు, కొప్పరపు బలరాం, గుగులోతు బాలాజీ, గార్లపాటి శ్రీనివాసరావు, బొగ్గరపు మురళి ,సొంటి రాంబాబు ,చిత్తలూరు నరేష్, పసుమర్తి శ్రీనివాసరావు, చారు గుండ్ల సందీప్ , ప్రముఖులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జక్కంపూడి కృష్ణమూర్తికి పరామర్శ



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ వైరా మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ వేమిశెట్టి నాగేశ్వరరావు, కేతేపల్లి భాస్కర్‌రావు పరామర్శించారు. ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన కుమారుడితో కొద్దిసేపు మాట్లాడారు. ఈకార్యక్రమంలో వారి వెంట చంపలరాజు ఉన్నారు.

## పరాంకుశరావు సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండపనేని పరాం కుశరావు సేవలు మరవలేనివి అని పలు వురు కొనియాడారు. నేలకొండపల్లి మండ లం లోని బైరవునిపల్లి లో కాంగ్రెస్ నాయకుడు పరాంకుశరావు ప్రధమ వర్ధంతి సందర్భంగా కుమారులు రాంచందర్‌రావు, లక్షణ్‌రావు లు తండ్రి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసి న విగ్రహాం ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడారు...గ్రామాభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేశారని అన్నారు. ఆయన లేని లోటు తీర లేనిదని అన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు చెరువు స్వర్ణ, కనకబండి సీతారాములు, గోళ్ల శ్రీనివాసరావు, పోలంపల్లి నాగేశ్వరరావు, మల్లేబోయిన ఉపేందర్, గండు సైదులు, నూక పెద్ద నాగయ్య, పెద్దపాక సైదులు, వెంకటపిచ్చయ్య, బెజవాడ నాగేశ్వరరావు, గోపి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మువ్వాకు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/కారేపల్లిః** ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో మువ్వా విజయ్‌బాబుకు కారేపల్లి కాంగ్రేస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీను, ఎండి.యాకూబ్ అలి, తోగర శ్రీను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## కూసుమంచికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు అభినందనీయం

**ప్రజాపక్షం/కూసుమంచి :** పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొన్నిసంవత్సరాల నుంచి పోరాటాలు చేయడం వల్ల ఈ సంవత్సరం పాలేరు ఎమ్మెల్యే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ విద్య సంవత్సరం కూసుమంచి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్, కళాశాలను ఏర్పాటు చేయడంతో అభినందనీయమని పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ అన్నారు. జూనియర్ కళాశాల ఏర్పాటును ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కమిటీ స్వాగతిస్తున్నట్లు తెలిపారు. పిడిఎస్‌యు పోరాట ఫలితంగా కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది.

# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

**-సమాజాభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం**
**-కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని**





**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** ఆర్యవైశ్యులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. లక్ష్మీ దేవిపల్లి మండల పరిధిలోని దారా ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగిన ఆర్య వైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకార సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సమాజాభివృద్ధిలో అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర ప్రముఖమైందన్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన ఆర్యవైశ్యులు తమ వ్యాపారాలకు పరిమితం కాకుండా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్యవైశ్య పేదలతో పాటు ఇతర వర్గాల పేదలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ తోడ్పాటునందించడం అభినందనీయమన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు కనీస మౌళిక వసతులు కల్పించని పరిస్థితిలో సంఘం ద్వారా త్రాగు నీరు, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, పేద కుటుంబాల వివాహాల కోసం ఆర్థిక చేయూతనందిస్తూ పటువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు దారా రమేష్, నాయకులు దోసపాటి వెంకటేశ్వరరావు, శారద, విజయ్‌భాస్కర్, రామలింగం, చంద్రగిరి శ్రీనివాసరావు, లగడపాటి రమేష్, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపుకు శాశ్వత పరిష్కారం చూపాలి

**- కలెక్టర్‌కు విన్నవించిన సిపిఐ బృందం**



**ప్రజాపక్షం/భద్రాచలం :** గోదావరి వల్ల ఇబ్బదులు పడుతున్న ప్రజలకు శాశ్వత పరిష్కారంలో భాగంగా ముంపు కాలనీలు నిర్మించిస్తామని గత పాలకులు హామీ ఇచ్చి విస్మరించారని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వమైన అందుకు అడుగులేసే విధంగా నివేదికలు పంపాలని కోరుతూ జిల్లా కలెక్టర్ భవేష్ వి పాటిల్ ను కోరింది. గోదావరి వరద పరిస్థితిని పరిశీలించేందుకు భద్రాచలం వచ్చిన ఆయనను కలిసిన ప్రతినిధి బృంధం పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది. ముంపుప్రాంతాల్లో అధికారులంతా అప్రమత్తంగా ఉండేలా చూడాలని కోరారు. జిల్లాలో రెడ్ అలెర్ట్ ప్రకటించినందున అధికారులతో పాటు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చూడాలని, వరదనీరుపట్టణంలోకి ప్రవేశించకుండా స్లూయిస్‌ల వద్ద చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు సాధనపల్లి సతీష్, పితాని మనసే, కృష్ణయ్య, శ్రీనివాస్, అశోక్ కుమార్, శివ తదితరులున్నారు.

# రోటరీ ఇన్‌భద్ర నూతన కార్యవర్గం ఎన్నిక




**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఐటిసి అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక నందు 28వ ఇన్స్టాలేషన్ కార్యక్రమం కళాభారతీ ఆడిటోరియంలో శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి యూనిట్ హెడ్ ప్రణవ్ శర్మ అధ్యక్షత వహించారు. ఇన్స్టాలేషన్ అధికారి డిస్ట్రిక్ట్ 3150 ప్రస్తుత గవర్నర్ శరత్ చౌదరి విచ్చేశారు. గవర్నర్ ఈ సంవత్సర కార్యవర్గ ప్రెసిడెంట్ డివిఎం నాయుడు, సెక్రటరీ వి సాయిరామ్, ఇతర కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. గత సంవత్సరం ఈ క్లబ్ చేసిన సేవలను కేవీఎస్ గోవింద రావు పవర్ పాయింట్స్ ప్రెజంటేషన్ ద్వారా గవర్నర్‌కి చూపించారు. గవర్నర్ గత సంవత్సరం క్లబ్ చేసిన సేవలను కొనియాడారు. ప్రస్తుత సంవత్సర కార్యవర్గానికి మరిన్ని మంచి కార్యక్రమాలను చేయాలని దిశా నిర్దేశం చేశారు. తన సహాయ క్లబ్‌కు ఎల్లప్పుడు ఉంటుందని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబర్చిన సారపాక పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థినులకు స్కాలర్షిపులను అందజేశారు. మొత్తం 27 మంది విద్యార్థినులకు స్కాలర్షిపులను అందించారు. ఇదే వేదిక మీద రోటరాక్ట్ నూతన కార్యవర్గ ప్రెసిడెంట్ అరవింద్, సెక్రటరీ చైతన్య, ఇతర కార్యవర్గ సభ్యులచే డిస్ట్రిక్ట్ రోటరాక్ట్ రిప్రజంటీవ్ అశోక్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ డిస్ట్రిక్ 3150 పూర్వ గవర్నర్లు బి శంకర్‌రెడ్డి, మల్లాది వాసుదేవ్, డిప్యూటీ గర్నవర్ డి సాంబశివరావు, అసిస్టెంట్ గవర్నర్ పి భూషన్ రావు, రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా పూర్వ ప్రెసిడెంట్ టిఎస్ భాస్కరరావు, పిబి నిరంజన్, శ్యామ్ కిరణ్, రాజశేఖర్, చెంగల్‌రావు, చాంద్ పాషా, ప్రపుల్ల కుమార్, ప్రజాప్, నవీన్, రంజిత్‌కుమార్, డేవిడ్ అతివర్, భద్రాచలం మహిళా సమితి సభ్యులు రేష్మా శర్మ, ఆత్మ , మాధవి నాయుడు, కామేశ్వరి, సువాసిని తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి అంజుష వ్యాఖ్యాతగా వ్యవహరించారు. గుత్తేదారులు పాకాల దుర్గాప్రసాద్, యువి రావు, జలగం చంద్రశేఖర్, మహేష్‌రెడ్డి, యేసోబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు. రోటరాక్ట్ క్లబ్ తరపున నీలి మురళి, అరుణ్ సాయి, దీపక్, ప్రవీణ్, ఉమా మహేశ్వరి, రబీబు పాల్గొన్నారు.

# వరదముంపు ప్రాంత ప్రజలకు అండగా ఉందాం

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** వరద ముంపు ప్రాంతాల ప్రజలకు అండగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన నాయ కులు ఎడమకంటి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గోదావరి క్రమ క్రమంగా పెరుగుతున్నందున, వర్షాలు వరదల కారణంగా లోతట్టు ముంపు ప్రాంతాల ప్రజలను అక్కడున్న పరిస్థితులను బట్టి పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువజన నాయకులు, కార్యకర్తలు తమ వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. లోతట్టు వరద ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రజలకు అధికారులకు, ఎప్పటికప్పుడు వరద ముంపు పరిస్థితులను తెలియజేసే విధంగా యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. రాబోయే 2 రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సీజనల్ వ్యాధుల బారినపడకుండా లోతట్టు పరిసర ప్రాంత ప్రజలకు తగు సూచనలు, సలహాలు, అవగాహన కలిపిస్తూ, అధికారుల దృష్టికి పరిసర ప్రాంత సమస్యలు గుర్తించి వారు సహాయక చర్యలు తీసుకొనేలా కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

# అంగరంగ వైభవంగా బోనాల జాతర



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** మంగయ్య బంజర పెద్దమ్మ తల్లికి బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. మంగయ్య బంజర గ్రామభక్తులు, అలాగే గాంధీనగర్ గ్రామ భక్తులు ఈ యొక్క బోనాల జాతరలో చిన్న పెద్ద అందరు కలిసి భక్తి శ్రద్ధలతో మేళతాళలతో మహిళలు బోనాలు ఎత్తుకొని అమ్మవారిని మనసారా పూజించి పాడి పంటలు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో మంగయ్య బంజన, గాంధీనగర్ గ్రామ పెద్దలు, గ్రామ భక్తులు అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**



**ప్రజాపక్షం/ఏన్కూరు:** మండలంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఎమ్మెల్యేకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గురుపౌర్ణమి సందర్భంగా భక్తులు ఉదయం నుండే ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఉదయాన్నే స్వామి వారిని అలంకరించి పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాదావత్ రవి, వేదపండితులు మేడూరి రంగాచార్యులు, మేడూరి కిరణ్‌కుమారాచార్యులు, మేడూరి కిషోర్ కుమారాచార్యులు, ఆలయ వ్యవస్థాపకులు ఆవుల నర్సయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువజన సంఘాల జిల్లా అధ్యక్షునిగా పసుమర్తి కిషోర్



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ఆర్య సంఘం యువజన సంఘాల జిల్లా అధ్యక్షునిగా పసుమర్తి కిషో ర్ నియమితులైన్నారు. ఆదివారం జరిగిన ఆర్యవైశ్య సంఘం జిల్లా సమావేశంలో పసుమర్తి కిషో ర్ చేత ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణ ప్రమాణ స్వీకారం చే యించారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు పసుమర్తి కిషోర్ మాట్లాడుతూ చంద్రుగొండకు చెందిన తనపై నమ్మకం ఉంచి యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర జిల్లా కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దారా రమేష్, ఆర్య సంఘం మండల నాయకులు పాల్గొన్నారు.

# పొంగుపొర్లుతున్న వాగులు



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలంలో ఎడతెరిపి లేకుండా తెల్లవారుజాము నుండి రాత్రి వరకు కురుస్తున్న వర్షానికి చెరువులు, వాగులు నిండి పొర్లుతున్నాయి. ఈ వర్షానికి పంట చేనులన్ని నిండి కొట్టుకుపోతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కొట్టుకుపోయిన పత్తి చేనులకి నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# సాయిబాబా ఆలయానికి బీరువా బహూకరణ



**ప్రజాపక్షం/కారేపల్లి:** మండల కేంద్రమైన కారేపల్లిలోని సాయిబాబా ఆలయానికి ఖమ్మంకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు మొరిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీదేవి దంపతులు బీరువాను బహూకరించారు. గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం సాయిబాబా ఆలయ కమిటీకి రూ.9వేలు విలువైన బీరువాను మొరిశెట్టి వెంకటేశ్వర్లు దంపతులు సాయిబాబా ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు నాగసాయిశర్మ, సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు బుచ్చిబాబు, ఇందుర్తి సురేందర్‌రెడ్డి, యర్రా చక్రపాణి, గంగరబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు వినతి



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి పంచాయతీలోని మైనారిటీలకు సంబంధించిన పలు అభివృద్ధి పనుల గురించి స్థానిక కాంగ్రేస్ నాయకులు మేదరి టోని ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌కు మైనారిటీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ ఎండి.హనీఫ్, జిల్లా మైనారిటీ సెక్రటరీ మజీద్‌పాషా, షాదీఖానా చైర్మన్ షేక్ షఫి, అడ్డగొడ ఐలయ్య పాల్గొన్నారు.